8,9లో.. స్థాయి అధికారులతో సమీక్ష కుండా నదికి వదిలిన ప్రతిసారి నది పరీ రులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. వరద బాధితులకు మిగతా 3లో

# పోస్టులు 9,596.. అర్హులు 58,249

- సచివాలయ పోస్టుల భర్తీకి సర్వం సిద్ధం
- రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం మెరిట్ జాబితా రూపకల్పన
- అభ్యర్థులకు నేడు కాల్ లెటర్లు చేరే అవకాశం
- 23, 24, 25 తేదీల్లో జెడ్పీలో సర్టిఫికెట్ల పరిశీలన
- పోస్టులకు అనుగుణంగా ప్రత్యేక బోర్డుల ఏర్పాటు

**కర్నూలు(అర్బన్):** జిల్లాలో సచివాలయ పోస్టుల భర్తీకి అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో మొత్తం 9,596 పోస్టులు ఉండగా.. 2,01,886 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 1 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించిన పరీక్షలకు 1,80,728 మంది హాజరయ్యారు. గురువారం ఫలితాలు వెలువడగా.. 58,249 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. శుక్రవారం అర్ధ రాత్రి దాటిన తర్వాత జిల్లాకు ఎంపిక జాబితా చేరింది. శనివారం ఉదయం

మిగతా 2లో



సర్టిఫికెట్ల పరిశీలన జరగనున్న జెడ్పీ ప్రాంగణం

# పోస్టులు 9,596.. అర్హులు 58,249

**పోస్టుల వారీగా అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలు**

| క్ర.సం | ఉద్యోగం పేరు | మొత్తం పోస్టులు | అర్హులైన అభ్యర్థులు |
|---|---|---|---|
| 01 | పంచాయతీ కార్యదర్శి గ్రేడ్–5 | 473 | 12,155 |
| 02 | విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ( గ్రేడ్– 5 ) | 224 | 2,248 |
| 03 | ఏఎన్ఎం/ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) గ్రేడ్–3 | 1,009 | 2,735 |
| 04 | అనిమల్ హజ్బెండరీ అసిస్టెంట్ | 770 | 246 |
| 05 | విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ | 23 | 124 |
| 06 | విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ | 304 | 472 |
| 07 | విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ | 590 | 1,659 |
| 08 | విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్ | 11 | 121 |
| 09 | మహిళా పోలీస్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్/ వార్డు ఉమెన్ అండ్ వీకర్ సెక్షన్ ప్రొటెక్షన్ సెక్రెటరీ | 1,181 | 1,915 |
| 10 | ఇంజనీరింగ్ అసిస్టెంట్ (గ్రేడ్–2) | 881 | 3,134 |
| 11 | పంచాయతీ సెక్రటరీ గ్రేడ్–6 (డిజిటల్ అసిస్టెంట్) | 881 | 592 |
| 12 | విలేజ్ సర్వేయర్ గ్రేడ్–3 | 881 | 2,248 |
| 13 | వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ | 881 | 12,155 |
| 14 | వార్డు అమెనిటీస్ సెక్రటరీ గ్రేడ్–2 | 244 | 3,134 |
| 15 | వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ | 255 | 1,754 |
| 16 | వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ గ్రేడ్–2 | 254 | 389 |
| 17 | వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ గ్రేడ్–2 | 255 | 755 |
| 18 | వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ | 233 | 12,156 |
| 19 | వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ గ్రేడ్–2 | 246 | 257 |
| | మొత్తం | 9,596 | 58,249 |

▶ మొదటి పేజీ తరువాయి

నుంచే పోస్టులకు అనుగుణంగా ఆయా ప్రభుత్వ శాఖలకే ఎంపిక జాబితాలను పంపించారు. ఆయా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులే రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ అనుమతితో కాల్ లెటర్లు, ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారం పంపించేందుకు చర్యలు చేపట్టారు. ఎంపికైన అభ్యర్థులందరికీ 22వ తేదీ ఉదయానికల్లా సమాచారం అందే అవకాశం ఉంది. కాల్ లెటర్లు, ఎస్ఎంఎస్‌లు అందిన వెంటనే అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

**23 నుంచి ధ్రువపత్రాల పరిశీలన**

సచివాలయ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 23, 24, 25వ తేదీల్లో జిల్లా పరిషత్ ప్రాంగణంలో నిర్వహించనున్నారు. జెడ్పీ ప్రాంగణంలోని డీపీఆర్‌సీ భవనం, సమావేశపు హాలు, మినీ మీటింగ్ హాలు, పీఆర్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన విశ్వేశ్వరయ్య భవన్, మండల పరిషత్ కార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టనున్నారు. ఆయా ఉద్యోగాలకు సంబంధించి వేర్వేరుగా.. అభ్యర్థులు ఇబ్బంది పడకుండా బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.

## పోస్టులు 770..అర్హులు 246

కర్నూలు(అగ్రికల్చర్): గ్రామ సచివాలయాల్లో పశుసంవర్ధకశాఖకు సంబంధించిన పోస్టులు 770 ఉండగా.. వచ్చిన దరఖాస్తులు 405 మాత్రమే. ఇందులోనూ పరీక్షల్లో అర్హత సాధించిన వారు 246 మంది మాత్రమే. దీంతో 524 పోస్టులు మిగిలిపోనున్నాయి. ఈ పోస్టులకు వెటర్నరీ డిప్లొమా, వెటర్నరీకి సంబంధించిన వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసిన వారు అర్హులు. ఈ కోర్సులు చేసిన వారు తగినంత మంది లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా.. అర్హులైన వారి సర్టిఫికెట్ల పరిశీలనకు పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రయ్య ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 23 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన జిల్లా పరిషత్‌లో నిర్వహించనున్నారు.

**వ్యవసాయశాఖలో..**

వ్యవసాయశాఖకు సంబంధించి గ్రామ సచివాలయాల్లో 590 పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు జేడీఏ విల్సన్..ఐదు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఉద్యానశాఖకు సంబంధించి గ్రామ సచివాలయాల్లో 304 పోస్టులు ఉన్నాయి. వీటికి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు మూడు టీమ్‌లు ఏర్పాటు చేశారు.

## పీపీల పనితీరుపై సమీక్ష

కర్నూలు లీగల్: జిల్లాలో పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ల(పీపీల)పనితీరుపై డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సదుజ




WANTED
POSITION Graphic Designer
ELIGIBILITY Corel Draw, Photoshop (Publishing Sector)
SATISFYING SALARY

**భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ**
ఆర్థిక సేవల శాఖ, డెట్స్‌రికవరీ ట్రిబ్యునల్ -2, హైదరాబాద్ వద్ద, 1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500 001, ఫోన్: 040-24756467

**అమ్మకం ప్రకటన కం-ఇ-వేలం**

R.P.No.2619/2017 తేది : 18-09-2019

రికవరీ ఆఫ్‌డెట్స్ డ్యూటు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్ 1993తో చదువబడే ఆదాయపన్ను చట్టం 1961కి రెండవ షెడ్యూలులోని రూల్స్ 38, 52 (2) క్రింద అమ్మకం ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — CH / దరఖాస్తుదారు
Vs
శ్రీ పైయింటి సురేష్ మరియు ఇతరులు — Cds / ప్రతివాదులు

రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూటు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19 (22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ II, హైదరాబాద్‌చే RP No. 2619/2017 తేది. 18.10.2017 గల రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడింది. సర్టిఫికెట్ డెటార్స్ నుంచి ఆదాయపన్ను చట్టం, 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్‌లో తెలిపిన రూ. **24,12,074.17/- (ఇరవై నాలుగు లక్షల పన్నెండు వేల డెబ్బై నాలుగు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)** వడ్డీ, వ్యయాలు మొ॥ వాటివతో రాబట్టుకొనుటకు ఆర్.పి.నెంబర్ 1027 ఆఫ్ 2018 లో దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించారు. రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు ఇందులో జతపరచిన షెడ్యూలులో పేర్కొన్న తనఖాపెట్టిన / తాకట్టు పెట్టిన ఆస్తి అమ్మకానికి దిగువ సంతకందారు ఆదేశించారు. **30.10.2019న (అమ్మకానికి నిర్ణయించిన తేది)** రూ. **24,12,074.17/- (ఇరవై నాలుగు లక్షల పన్నెండు వేల డెబ్బై నాలుగు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే)** ప్లస్ రికవరీ సర్టిఫికేట్ తేదీ నుంచి ఆదేశించిన విధంగా వడ్డీ ప్లస్ వ్యయం బకాయి ఉంది. ఏదేని వాయిదా ఉత్తర్వు ఇవ్వనట్లయితే సదరు ఆస్తి **30.10.2019**న ఇ-వేలం ద్వారా అమ్మబడుతుంది. మరియు బిడ్డింగ్ సర్వీస్ ప్రొవైడర్ **"M/s e-procurement Technologies Limited** చే వెబ్‌సైట్ "https://drt.auctiontiger.net" ద్వారా " ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడుతుంది. సంప్రదించవలసిన వ్యక్తి శ్రీ డి. భాస్కర్, కాంటాక్ట్ నం. 83414 10158 (హైదరాబాద్), ఇ-మెయిల్